# నీలగిరి ఎక్స్ ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 138 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 15-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

దేశమంతగూడ దేజరిల్లగ జేయు
పర్వమిదియె సుమ్ము గర్వముగను
వేడుకగను ప్రజలు వాడవాడలజూడ
వందెమాతరమని వందనమిడె

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




# న్యూ ఇండియా థీమ్


## అదిరిపోయేలా పంద్రాగస్టు వేడుకలు

- ఎర్రకోటపై జాతీయ పతాకావిష్కరణ చేయనున్న ప్రధాని
- ఆపరేషన్ సిందూర్ పేరుతో దేశవ్యాప్తంగా ఆర్మీ ప్రదర్శనలు
- ఈ వేడుకలకు 5000 మంది అతిథులకు ఆహ్వానం
- అభివృద్ధి పథంలో భారత థీమ్ తో శకటాల ప్రదర్శన

**న్యూఢిల్లీ,,ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవం స్పెషల్ కానుంది. మొదటిసారిగా భారత సైన్యం నేవి వైమాని దళం కోస్ట్ గార్డ్, ఇతర పార మిలిటరీ విభాగాలు, వివిధ పోలీస్ దళాలు అస్సాం రైఫిల్స్ సిబ్బంది, బ్యాండ్లు దేశవ్యాప్తంగా 96 నగరాల్లో సంగీత ప్రదర్శనలు ఇవ్వబోతున్నాయి. ఈ బ్యాండ్ల సంగీతం దేశ బలం, ఐక్యతను చాటి చెప్పబోతున్నాయి. ఇక ఢిల్లీలోని ఇండియా గేట్ , కర్తవ్యా పథ్, విజయ్ చౌక్, పురాణ ఖిల నిజముద్దీన్ , న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో వంటి ఐకానిక్ ప్రదేశాలు ఈ వేడుకలతో కళకళలాడునున్నాయి

-మిగతా 2 లో



## కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్..

- జలవిలయానికి 46 మంది బలి..!
- 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి
- మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

**శ్రీనగర్,**

జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు

-మిగతా 2 లో

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల



- తక్షణ సహాయ చర్యలకు సింద్ధం కావాలి
- సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ,ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు.

-మిగతా 2 లో


## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ



**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

## పాక్ భారత్ స్ట్రాంగ్ వార్నింగ్




- పాక్ నేతలు, అధికారుల ప్రేలాపనలు..!
- తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన భారత్..!

**న్యూఢిల్లీ,,ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత్‌పై విషం కక్కుతూ అడ్డగోలుగా మాట్లాడుతున్న పాకిస్తాన్‌కు చెందిన నేతలు, అధికారులకు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయని విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు,

-మిగతా 2 లో



## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

- డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
- ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పదం

**హైదరాబాద్,**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని

-మిగతా 2 లో



## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటీఆర్, హరీష్ రావు

**హైదరాబాద్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది

-మిగతా 2 లో

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు



- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ,ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది

-మిగతా 2 లో

## ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ



- రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా
- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపీ రఘునందన్

**హైదరాబాద్,**

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన

-మిగతా 2 లో

## పులివెందుల, ఒంటిమిట్ట టిడిపి కైవసం

- పులివెందుల్లో వైసిపికి డిపాజిట్ గల్లంతు
- కౌంటింగ్‌ను బారుకాట్ చేసిన వైసిపి

**కడప ప్రతినిధి**

ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో టిడిపి భారీ మెజార్టీతో విజయాన్ని సాధించింది. గురువారం మను పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. పులివెందుల స్థానానికి 7,794 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 11, 145 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. నోటా, తిరస్కరణకు గురైన ఓట్లుపోగా 7,638 ఓట్లు లెక్కించారు. టిడిపి అభ్యర్థి మారెడ్డి లతకు 6,716 ఓట్లు పడ్డాయి. వైసిపి అభ్యర్థి తుమ్మల హేమంత్ రడ్డికి

-మిగతా 2 లో

తెలుగు దేశం

# కిష్త్‌వార్‌లో క్లౌడ్ బరస్ట్..

(మొదటి తరువాయి)

సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు- చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు- చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు- చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

# పాక్ భారత్ స్ట్రాంగ్ వార్నింగ్

(మొదటి తరువాయి)

(మొదటి తరువాయి)

వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటేనంటూ మంత్రిత్వశాఖ ఘాటుగా స్పందించింది. పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. వారి పద్ధతి ఇదేనని.. ఈ విధానంతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటారని విమర్శించారు. ఇటీవల జరిగినట్లుగా మళ్లీ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. సింధు నది జలాల అంశంపై ఇటీవల పాక్ నేతలతో పాటు సైన్యాధిపతి మునీర్ అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంపై జైస్వాల్ మాట్లాడారు. భారతదేశం వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉందని అన్నారు. భారతదేశం కాల్పుల విరమణ, బందీలను బేషరతుగా విడుదల చేయాలని.. గాజాకు నిరంతరాయంగా మానవతా సహాయం సరఫరా కోసం మద్దతు తెలుపుతుందన్నారు. రెండుదేశాల ప్రజలు, శాంతి, భద్రతతో జీవించగలిగేలా భారత్ రెండుదేశాల మధ్య సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి హాజరువుతారా? లేదా? అన్నదానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జైస్వాల్ తెలిపారు. ఈ నెలలో రష్యాలోని మాస్కోలో జరగనున్న ఇండియా-రష్యా ఇంటర్-గవర్నమెంటల్ కమిషన్ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొంటారని.. వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక సహకారంపై చర్చిస్తారన్నారు. భారతదేశం-అమెరికా రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడం గురించి జైస్వాల్ మాట్లాడుతూ భారతదేశం-అమెరికా రక్షణ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సంబంధానికి ఒక కీలమైన స్తంభమని.. అమెరికా రక్షణ విధాన బృందం ఆగస్టు మధ్యలో ఢిల్లీకి వస్తుందని తెలిపారు. ఈ నెలలో రెండు దేశాల మధ్య 'యుద్ధ్ అభ్యాస్' అనే సైనిక వ్యాయామం జరుగుతుందని.. అలాగే, ఈ నెలాఖరులో 2 ం 2 ఇంటర్-సెషనల్ సమావేశం కూడా ప్రతిపాదించినట్లు చెప్పారు. రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. డాలర్‌పై మాట్లాడుతూ ఈ అంశంపై ఇప్పటికే తమ వైఖరిని స్పష్టం చేశామన్నారు. డాలర్-డిమోనిటైజేషన్ భారతదేశ ఆర్థిక ఎజెండాలో భాగం కాదన్నారు. భారతదేశం-చైనా సరిహద్దుచ వాణిజ్యంపై తన వైఖరిని స్పష్టం చేసింది. ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కి లా పాస్, సిక్కింలోని నాథూ లా పాస్ వంటి వాణిజ్య పాయింట్ల ద్వారా సరిహద్దు వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడంలో సహాయం చేయడానికి చైనా వైపు నుంచి సంప్రదింపులు కొనసాగిస్తున్నామని ఆయన వివరించారు.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

(మొదటి తరువాయి)

నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

# ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

(మొదటి తరువాయి)

ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి.

# న్యూ ఇండియా థీమ్

(మొదటి తరువాయి)

**అభివృద్ధి దిశగా అడుగులు**

న్యూ ఇండియా థీమ్ తో ఈసారి స్వాతంత్ర దినోత్సవాలు జరుపనుంది కేంద్ర ప్రభుత్వం, ఈ వేడుకలు నైపద్యంలో గ్రాండ్ రిహాల్సల్స్ జరిగాయి. కార్యక్రమంలో సుమారు 2,500 మంది క్యాండేట్లు, మై భారత వాలంటీర్లు న్యూ ఇండియా లోగోను తయారు చేస్తూ... అద్భుతమైన దృశ్యాన్ని సృష్టించారు..

**5000 మంది అతిథులు**

ఈసారి వేడుకలకు 5000 మందిని ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. వారిలో స్పెషల్ ఒలంపిక్స్ 2025లో పాల్గొన్న క్రీడాకారులు, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించిన అథ్లెట్లు, ఖేలో ఇండియా పారా గేమ్స్ బంగారు పతక విజేతలు, జాతీయ తేనెటీగల పెంపకం మిషన్లో ఉత్తమ రైతులు పోటీల్లో గెలిచిన విద్యార్థులు ఉన్నారు. అంతేకాదు పరిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, భాగమవుతారు. అలాగే స్వాతంత్ర దినోత్సవం ఆహ్వానకార్డులపై ఆపరేషన్ సింధూర్ లోగో తో పాటు ఇండియా పురోగతికి చిహ్నంగా ఉన్న చినబ్ వంతెన చిత్రాన్ని ముద్రించారు

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

(మొదటి తరువాయి)

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

(మొదటి తరువాయి)

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ- వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

(మొదటి తరువాయి)

మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు.

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపి కైవసం

(మొదటి తరువాయి)

కేవలం 683 ఓట్లు మాత్రమే లభించాయి. వైసిపి అభ్యర్థి డిపాజిట్ కూడా గల్లంతైంది. ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానానికి 20 వేల ఓట్లు పోల్‌కాగా, నోటా 29, తిరస్కరణకు గురైన 582 ఓట్లు పోగా 19,389 ఓట్లను లెక్కించారు. మొదటి రౌండులో 9,703 ఓట్ల లెక్కింపులో టిడిపి అభ్యర్థి అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డికి 6,270 ఓట్లు పడ్డాయి. వైసిపి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 3,165 ఓట్లు పోలయ్యాయి. రౌండవ రౌండ్‌లో 9,686 ఓట్లలో టిడిపికి 6,235 ఓట్లు, వైసిపికి 3,186 ఓట్లు పోలయ్యాయి. మూడు రౌండ్ల కలిపి లెక్కిస్తే టిడిపికి 12,505 ఓట్లు లభించగా వైసిపికి 6,351 ఓట్లు లభించాయి. టిడిపి అభ్యర్థి కృష్ణారెడ్డి 6,154 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గెలుపొందిన అభ్య ర్థులకు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కౌంటింగ్‌ను వైసిపి బారుకాట్ చేసింది. ఉమ్మడి కడప జిల్లాలోని ఒంటిమిట్ట, పులివెందుల టిడిపి జడ్‌పిటిసి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించిన నేపథ్యంలో టిడిపి శ్రేణులు బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నాయి. పులివెందుల టిడిపి అభ్యర్థి గెలుపు పట్ల మంత్రి సవిత, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## 2025 ఆగస్టు 15, శుక్రవారం




మాసం - పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం
తిథి
సప్తమి - ఆగస్టు 15 రా. 02:07 వరకు
అష్టమి - ఆగస్టు 15 రా. 11:50 నుండి ఆగస్టు 16 దేవిదినం 09:34 వరకు
నక్షత్రం
అశ్విని -ఆగస్టు 14 సా. 09:05 వరకు
భరణి - ఆగస్టు 15 సా. 07:35 నుంచి ఆగస్టు 16 సా. 06:05 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 6:03
సూర్యాస్తమయం: సాయంత్రం 6:38
చంద్రోదయం చంద్రాస్తమయం
చంద్రోదయం: రాత్రి 11:02
చంద్రాస్తమయం: ఆగస్టు 16 మధ్యాహ్నం 12:31
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:15
అభిజిత్ ముహూర్తం: 11:55 - 12:45 మధ్యాహ్నం
అమృతకాలం: రా. 01:35 - 03:05
అశుభ సమయాలు
రాహుకాలం: 10:46 AM - 12:20 PM
యమగండం: 3:29 PM - 5:03 PM
దుర్ముహూర్తం: ఉదయం 08:34 - 09:24 AM & మధ్యాహ్నం 12:45 - 01:36 PM
వర్జ్యం: 04:36 PM - 06:06 PM

# అక్కన్నపేటలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి


### బహుజన చక్రవర్తికి ఘన నివాళులు



**అక్కన్నపేట, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సామాజిక విప్లవకారుడు, తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా అక్కన్నపేట మండల కేంద్రంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పాపన్నకు ఘన నివాళులు అర్పించారు.పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ట్యాంకుబండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. చత్రపతి శివాజీ సమకాలికుడిగా మొగల్ సామ్రాజ్యాన్ని వణికించిన వీరుడు పాపన్న అని ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్, మేకల వీరన్న యాదవ్, జంగంపల్లి ఐలయ్య, పచిమట్ల శ్రీకాంత్ గౌడ్, బుర్ర ప్రభాకర్ గౌడ్, గంపల శ్రీనివాస్, మార్క తిరుపతి గౌడ్, బొంగని శ్రీనివాస్ గౌడ్, జాగిరి రవీందర్ గౌడ్, మేక రమేష్, బానోతు భాస్కర్ నాయక్, భూక్య మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

### పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**హుజురాబాద్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహ ప్రవేశం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై, "పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం తర్వాత, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే గృహ ప్రవేశం జరగడం గర్వకారణం" అని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని, అదనంగా వెయ్యి ఇళ్లు గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఉచిత రవాణా, రైతు భరోసా, బోనస్, రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగ' ప్రచారం. అంతటా దేశభక్తిని రేకెత్తిస్తుంది



**యాచారం,ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
"హర్ ఘర్ తిరంగా" అనేది భారత ప్రభుత్వం యొక్క ఒక కార్యక్రమం, దీని లక్ష్యం ప్రజలను వారి ఇళ్లలో జాతీయ జెండాను ఎగురవేయడానికి ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం ఆగస్టు 13 నుండి 15 వరకు జరుగుతుంది, మరియు ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారి ఇళ్లలో జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశభక్తిని చాటుకుంటారు.
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తక్కళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, పగడాల శ్రీశైలం తన నివాసం పై గర్వంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈసందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంతో తెలంగాణ వ్యాప్తంగా 40 లక్షల ఇండ్లపై మువ్వన్నెల జెండాలు రెపరెపలాడనున్నాయి ఆయన తెలిపారు.

# ఆమనగల్‌లో బీసీ హాస్టల్ శిలాఫలకం వివాదం

### -ప్రోటోకాల్ ఉల్లంఘనపై బీజేపీ నేతల ఆగ్రహం



**ఆమనగల్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్ మున్సిపాలిటీలో బీసీ హాస్టల్ శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని బీజేపీ నేతలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో నిబంధనలు పాటించకపోతే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ కండె హరి ప్రసాద్ మాట్లాడుతూ, శిలాఫలకంలో మాజీ జెడ్పీ చైర్మన్ బాలాజీ సింగ్ పేరు ప్రస్తావించడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఒత్తిడితో అధికారులు ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. "ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, ఎక్కడికక్కడ అడ్డుకుంటాం" అని స్పష్టం చేశారు.ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ పేరు లేకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే తన అనుచరుల పేర్లు చేర్చడం సరైనది కాదని స్థానిక నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీసీ వెల్ఫేర్ అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, పద్మ, ప్రశాంత్, రవి రాథోడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై బీఎస్పీ ఆగ్రహం



**హుస్నాబాద్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఖరీఫ్ సీజన్‌లో సిద్దిపేట జిల్లాలో 5 లక్షల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు సాగు జరుగుతున్నా, కేంద్ర బీజేపీ ప్రభుత్వం సరిపడా యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని బీఎస్పీ నేతలు ఆరోపించారు.నానో యూరియా, డి.ఏ.పీ వల్ల అధిక దిగుబడి వస్తుందని కేంద్రం చెబుతున్నా, శాస్త్రీయ ఆధారాలు లేవని విమర్శించారు. సబ్సిడీ ఎరువులపై కుట్రలు, ఉపాధి హామీ పథకానికి తక్కువ కేటాయింపులు, రైతు వ్యతిరేక చట్టాలపై బీజేపీ వైఖరిని బీఎస్పీ నేతలు ధ్వజమెత్తారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణ చర్యలు తీసుకోవాలని బీఎస్పీ తరఫున పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కాశ వేణి ఓదాయ్య, దొంతర వేణు, రాములు, మల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**షాద్‌నగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
టీచర్స్ కాలనీలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, సత్యభామ, రాధ, గోపికల వేషధారణలతో నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. కృష్ణ లీలలు, కంస సంహారం, భక్తి గీతాలు, ఉపన్యాసాలతో విద్యార్థుల ప్రదర్శనలు మంత్రముగ్ధం చేశాయి.ప్రధానోపాధ్యాయులు తులసి మాట్లాడుతూ "కృష్ణాష్టమి ధర్మ విజయం, సంస్కృతి బోధనకు ప్రతీక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతల మాయగా మారిన దేవంపల్లి


### -గంగిపల్లి ప్రధాన రహదారి





**దేవంపల్లి, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవంపల్లి నుండి గంగిపల్లి వెళ్ళే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలతో నిండిపోయి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. నిత్యం వందలాది మంది ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రహదారి మరమ్మతులపై అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర నిధులతో మొరం పోయడం జరిగిందని మాజీ 4వ వార్డు సభ్యురాలు శ్రీమతి కలవేని రజిత తెలిపారు. ప్రస్తుతం మాత్రం దీనిని పట్టించుకునే నాథుడే కరువైందని ఆమె వాపోయారు.ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, నిధుల కొరతతో పాటు సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఉందని వెల్లడించారు. సమస్య పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అలుగు పారుతున్న డిండి ప్రాజెక్టు



**దేవరకొండ,ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా డిండి మండలం లో ప్రాజెక్ట్ ఎగువన గల దుందుభి వాగు బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు వరద పరవళ్లు తొక్కుతోంది గురువారం మధ్యాహ్నం నుంచి ప్రాజెక్టు డ్యాం అలుగు పారుతుంది. శ్రీశైలం వెళ్లే పర్యాటకులు ప్రాజెక్టు ను వీక్షిస్తున్నారుదీనితో డ్యాం పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిటలాడుతుంది.

# నాగర్‌కర్నూల్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈరోజు తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. దేశభక్తి భావనను ప్రజల్లో నాటేందుకు చేపట్టిన ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని దేశసేవకు తమ అంకితభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాలైన ఎబివిపి, బీజేవైఎం, యువమోర్చా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, జాతీయవాదులు పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ పతాకాలు, నినాదాలతో నగర వీధుల్లో ర్యాలీ సాగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ విభాగ్ సంచాలకులు ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై, స్వాతంత్ర్య సంగ్రామ వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ప్రోగ్రాం కన్వీనర్‌గా పోల్దాస్ రాము వ్యవహరించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్, కార్యాలయ ప్రముఖ్ చందు, మాజీ అధ్యక్షులు రాము, ఏబీవీపీ కన్వీనర్ శివ, బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్టలో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం పర్యటన



**ఎలిగేడు, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2025 సందర్భంగా కేంద్ర బృందం గురువారం ధూళికట్ట గ్రామాన్ని సందర్శించింది. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రం, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, కిచెన్ గార్డెన్లు, డ్రైనేజీలను పరిశీలించి ఫోటోలు తీసుకున్నారు. అందుతున్న సేవలపై స్థానికులతో చర్చించి గ్రామ స్వచ్ఛతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అంజలి, పున్నమయ్య, ఏపీఓ సదానందం, ఏపీఎం గీత, సీసీ మల్లేశం, వివో ఏలు సదానందం, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 14వ వార్షికోత్సవం...

## హాజరైన మాజీ గవర్నర్ దత్తాత్రేయ...



**అంబర్పేట్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంబర్ పేట్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం దేవాలయ 14 వ ఆవిర్భావ బ్రహ్మోత్సవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అభిషేకం అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తాను సహకరిస్తానని అన్నారు. అమ్మవారి ఆలయంలో నాగ దేవాలయం కూడా ఉండటం శు భసూచకమని, నిష్టతో భక్తులు అన్ని పండుగలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆలయ అభివృద్ధికి సాంకేతిక సమస్యలు ఉంటే పరిష్కరించుకొని ముందుకు సాగాలని దేవస్థానం కమిటీకి మాజీ గవర్నర్ దత్తాత్రేయ సూచించారు. స్థానిక నేతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాంపల్లి జైహింద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అంబర్ పేట్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అభిషేకం అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి తాను సహకరిస్తానని అన్నారు. అమ్మవారి ఆలయంలో నాగ దేవాలయం కూడా ఉండటం శు భసూచకమని, నిష్టతో భక్తులు అన్ని పండుగలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆలయ అభివృద్ధికి సాంకేతిక సమస్యలు ఉంటే పరిష్కరించుకొని ముందుకు సాగాలని దేవస్థానం కమిటీకి మాజీ గవర్నర్ దత్తాత్రేయ సూచించారు. స్థానిక నేతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాంపల్లి జైహింద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పోలినేని రామ్మోహన్, ఋషి, గంధమల్లి శ్రీనివాస్, రాంపల్లి జైహింద్, ఉప్పు సత్యనారాయణ, కంచె చంద్రశేఖర్, వి.సత్యనారాయణ, తూర్పు రామచందర్, నరోత్తం రెడ్డి, విజయ్ కుమార్, బసవరాజ్, కిరణ్, రాజ్ కుమార్, కొండయ్య, గోపాల్, రాంచందర్, దేవేందర్, శ్రీధర్ గౌడ్, రాంపల్లి లీల, కట్ట రజిత, ఉప్పు రాళ్ల సుజాత, నరసరావుపల్లి సుగుణ, భూదేవి తుపాకుల సూర్య కళ, కట్ట మాలతి, తూర్పు లలిత, తూర్పు మాధవి, రేణుక, మాధవి, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు కోసం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సిపిఎస్ రద్దు డిమాండ్‌తో సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు పి.ఆర్.టి.యు–తెలంగాణ ప్రకటించింది. ఈ మేరకు ధర్నా పోస్టర్‌ను జిల్లా నాయకులు, టిజిఇజెఎసి ప్రతినిధులు కలిసి టి.ఎన్.జి.ఓ భవన్లో ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి మేనిఫెస్టో ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నేతలు కోరారు. సిపిఎస్ వల్ల ఉద్యోగుల పెన్షన్ హక్కు దూరమైందని, యుపిఎస్ ద్వారా కేంద్రం మరింత అన్యాయం చేస్తోందని విమర్శించారు.పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు సిపిఎస్ ఉద్యోగులు, ఓపిఎస్ ఉపాధ్యాయులు మహాధర్నాలో పాల్గొనాలని జిల్లా శాఖ పిలుపునిచ్చింది.

# ఆమనగల్లు పట్టణంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

## –ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు



**ఆమనగల్లు, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పట్టణ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఠాకూర్ బాలాజీ సింగ్, గూడూరు భాస్కర్ రెడ్డి, తెల్గమల్ల జగన్, డొకురి ప్రభాకర్ రెడ్డి, వస్పుల మానయ్య, మండ్లి రాములు, ఎస్ఐ వెంకటేష్, వస్పుల శ్రీకాంత్, తాళ్ళ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. తోట నరసింహ, గిరి యాదవ్, జంగయ్య, ఎర్రయ్య, మల్లేష్, పర్వతాలు, శేఖర్, చంద్రయ్య, శివ, కృష్ణ, నందు, బందయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో గీత భక్త సమాజం

## వయో శ్రేష్ఠులకు జాతీయ పతాకం పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" ఉద్యమానికి స్పందనగా గీత భక్త సమాజం ఆధ్వర్యంలో 80–90 ఏళ్ల వయో శ్రేష్ఠులకు జాతీయ పతాకాలు పంపిణీ చేశారు. రేగూరి రాజేశం (90), బూర్ల కాంతయ్య (87), కొండూరు సత్యనారాయణ (82), కాపర్తి బాపూరాజా (80) గృహాల్లో జెండా అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని సమాజ అధ్యక్షులు బండ సత్తయ్య, కార్యదర్శి ఉప్పల రామేశం నిర్వహించారు. 2022లో 75, 2023లో 76, 2024లో 77 జెండాలు పంపిణీ చేసిన గీత భక్త సమాజం, 2025లో 50 జెండాలు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది.

# హుస్నాబాద్ కేరళ హై స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

## వేషధారణలతో విద్యార్థుల సందడి



**హుస్నాబాద్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
స్థానిక కేరళ హై స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ– "శ్రీకృష్ణుడు విష్ణువు ఎనిమిదో అవతారంగా జన్మించిన రోజు కృష్ణాష్టమి. ఆయన జీవితం, బోధనలు విద్యార్థులకు తెలియజేయడం మా లక్ష్యం" అని తెలిపారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బుర్ర రాజేందర్, సెక్రటరీ అల్లే శిలేందర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో తిరంగా యాత్ర



**హుజురాబాద్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమం సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేసి నివాళులర్పించారు. "మువ్వన్నెల జెండా దేశ ఐక్యతకు, గౌరవానికి ప్రతీక. ప్రతి పౌరుడు ఇంటిపై జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలి" అని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**హుస్నాబాద్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కృష్ణవేణి మాంటిస్సోరి హై స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ముందస్తుగా వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు ఉట్టి కొడుతూ ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ "కృష్ణాష్టమి భక్తి, ధర్మ మార్గాన్ని బోధించే పండుగ. కృష్ణుడి జీవన తత్వం నేటి సమాజానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆమనగల్‌లో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ప్రారంభం

## పాల్గొన్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**ఆమనగల్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను ఆమనగల్ పట్టణంలో ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. బ్యాంకు చైర్మన్ తడక రమేష్, బ్రాంచ్ ఇన్‌చార్జ్ సాయికుమార్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, హరి శంకర్, కావ్య, భార్గవి, ఎల్ల స్వామి, బిట్టు భాస్కర్, ముక్తాల నరసింహ, మట్ట వెంకటయ్య గౌడ్, రషీద్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఐ కాల్వ గండి పరిశీలించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**వెల్దండ, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండలంలోని డీ–82 కేఎల్ఐ కాల్వకు ఇటీవల కురిసిన వర్షాలతో గండి పడిన ఘటనను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. లక్ష్మాపురం శివారులో కాల్వ పనులను పునర్ సమీక్షించి అధికారులతో చర్చించారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కొత్త బాధ్యతల్లోకి ఏసీపీ విజయ్‌కుమార్, సీఐ రామచంద్రరావు

## టీఎన్జీవోల సంఘం శుభాకాంక్షలు



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ రూరల్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్, వన్‌టౌన్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎల్. రామచంద్రరావుకు టీఎన్జీవోల సంఘం నాయకులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో మరింత ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణరావు, గూడ ప్రభాకర్ రెడ్డి, నాగుల నరసింహస్వామి, హర్మేందర్ సింగ్, సందీప్ రావు, కిరణ్ కుమార్ రెడ్డి, రమేష్ గౌడ్, మారుపాక రాజేష్, కోట రామస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాధరలో ఘనంగా తిరంగా ర్యాలీ



**గంగాధర, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మధురానగర్ గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జాతి సమైక్యతకు ప్రతీకగా సాగిన ఈ కార్యక్రమంలో వివేకానంద, సురభి, విన్నర్స్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీకృష్ణ, వైద రామానుజన్, పెరక శ్రావణ్ కుమార్, దూలం కళ్యాణ్, తుమ్ నారాయణ, సదాల భాస్కర్, మల్యాల వినయ్ సాగర్, శ్రీపతి రాజేంద్రప్రసాద్, రేండ్ల శ్రీనివాస్, గాలిపెల్లి శ్రీనివాస్, మోతే నరసింహారెడ్డి, వోడ్నాల రాజు, గంగాధర రవి, హర్ష రాజు, తాళ్ల రాజశేఖర్, సుంకరి అనిల్, తుమ్ కరుణాకర్, పెరుక మహేష్, బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కపిల్ బాలకుటీర్ విద్యార్థులకు జోనల్ స్థాయి ఎంపిక

## చెస్, యోగా పోటీల్లో ప్రతిభకు కలెక్టర్ అభినందన



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బైంసాలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో కపిల్ బాలకుటీర్ విద్యార్థులు చెస్, యోగా విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయి (దక్షిణ మధ్య క్షేత్రం) పోటీలకు ఎంపికయ్యారు. చెస్ అండర్–14 విభాగంలో బుర్ర అమృత, పాములపర్తి అనిశ్రీ, యోగా అండర్–17లో బాదిరెడ్డి స్మైలీ శ్రీ, వెల్దండి త్రిపురసుందరి, అమ్ముల వనజ, అడిపల్లి రిషిత,
అండర్–14 యోగా విభాగంలో జీల వేదాక్షరి, కానవేణి శివాని, హర్షిత, ప్రియదర్శిని ఎంపికయ్యారు.విద్యార్థుల విజయాన్ని జిల్లా కలెక్టర్ పమిల సత్పతి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, టీఎన్జీవో అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, కోచ్ అనుప్ కుమార్, ట్రస్టీ బల్మూరి కరుణాకర్ రావు, పాఠశాల ప్రధానాచార్యులు రాజమౌళి, సృజన్ కుమార్, శ్రీనివాస్, ప్రభు, చంద్ర, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో రిటైర్డ్ సైనికులకు సన్మానం



**హుస్నాబాద్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నందరం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ సైనికుడు కరివేద సంజీవరెడ్డి, కట్కూర్ గ్రామానికి చెందిన ఆఫీసర్ పంజా సదానందం, జవాన్ వినోద్‌లను బీజేపీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో "యువత ఆర్మీలో చేరి దేశ సేవలో ముందుండాలి" అని నేతలు ఆకాంక్షించారు.
సైనికులు మాట్లాడుతూ– "మా సేవలను గుర్తించి సన్మానించిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు. దేశం కోసం పనిచేసే ప్రతి సైనికుడికి ఇలాంటి గౌరవం అవసరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణ కంటి నరేష్, చెరుకు సంపత్, మడక రవికుమార్, అశోక్ రెడ్డి, సందబోయిన కుమార్, బానోత్ రవీందర్, పంజా రాజ కొమురయ్య, ఇరుగుదిండ్ల రాజకుమార్, జంగపల్లి శ్రీనివాస్, చందుపట్ల నాగరాజు, వేముల ప్రసాద్, సలేంద్ర తిరుపతి, ముఖిస సమ్మిరెడ్డి, బోడిగ ప్రవీణ్, పల్లె ప్రభాకర్ రెడ్డి, పంగ శ్రీనివాస్ రెడ్డి, నేరేళ్ల రమేష్, యాదగిరి, చెరుకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్–టిఎల్ఎం మేళా సందర్శించిన ఏఎంఓ డాక్టర్ షేక్



**ఎలిగేడు, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సుల్తానాపూర్ జెడ్పీ హై స్కూల్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్–టిఎల్ఎం మేళాను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– "టిఎల్ఎం బోధనోపకరణాల ద్వారా బహుళ తరగతుల విద్యార్థులకు కఠిన అంశాలను సులభంగా అర్థమయ్యేలా చేయవచ్చు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ టిఎల్ఎం వినియోగించాలి" అని సూచించారు. మేళాలో 25 బోధనోపకరణాలు ప్రదర్శించగా, వాటిలో 5 ఎంపికలు జిల్లా స్థాయి మేళాకు అర్హత సాధించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేంద్ర చారి, హెచ్ఎం దేవేందర్ రావు, సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ అర్సనపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్వి లిటిల్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు




**ఎలిగేడు, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆర్వి లిటిల్ కిడ్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికలు, యశోద, రాధాకృష్ణ వేషధారణలతో నాటికలు, సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పుట్టి కొట్టే కార్యక్రమం వైభవంగా సాగింది. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ వేగవంతం చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జాతీయ రహదారి 563 నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. భారత జాతీయ రహదారి సంస్థ ప్రాజెక్ట్ సంచాలకుడు దుర్గాప్రసాద్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, రెవిన్యూ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబులతో సమావేశం నిర్వహించారు. పరిహారం చెల్లించిన భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. భూ సేకరణలో ఉన్న పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

## చంద్రగిరి నియోజకవర్గ దోభిఘాట్ లు రజక సమస్య పై కలెక్టర్ కు వినతిపత్రం

**చంద్రగిరి. ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
యర్రావారిపాలెం మండలానికి చెందిన రాష్ట్రరజకకార్పొరేషన్ డైరక్టర్ అన్నాసముద్రం మధు చంద్రగిరి నియోజకవర్గ రజకులకు సంబందించిన దోభిఘాట్ లు రజక సమస్యలపై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లును కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు.


# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

మిషన్

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం


# డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం


## షాద్‌నగర్ సోలిపూర్ గ్రామ ప్రజలకు ఊరట



**షాద్‌నగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సోలిపూర్ గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ సునీతతో కలిసి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు.
పర్యావరణ సమస్యలు, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్‌తో కార్యాచరణ ప్రణాళికపై చర్చించి, త్వరలో డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో రఘు నాయక్, అగ్గనూర్ బస్వం, తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, సర్వర్ పాషా, గోపాల్ నాయక్, అనిల్, జంగారి రవి, ఇస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు

## 2 లక్షలతో ఏర్పాటు ప్రారంభించిన ఏసిపి



**షాద్ నగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హైవే పక్కన ఉన్న రాయికల్ గ్రామంలో ఇటీవల దొంగతనాలు పెరగడంతో భద్రతా చర్యల భాగంగా గ్రామ యువ నాయకుడు రాయికల్ శ్రీనివాస్ స్వయంగా ?2 లక్షల వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. "సీసీ కెమెరాలు నేరాల నివారణకు కీలకం" అని అధికారులు పేర్కొన్నారు. గ్రామ భద్రత కోసం ముందడుగు వేసిన శ్రీనివాస్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశన్న గౌడ్, దిద్దుల కృష్ణయ్య, పాండు నాయక్, యశోదమ్మ, యాదయ్య, సమద్, శంకరయ్య, శేఖర్ రెడ్డి, జంగయ్య, వెంకటయ్య, రామచంద్రయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, డీజే వేణు, బాలు, ప్రశాంత్, సందీప్, అభి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో మహిళల మహా సంకల్పం


## ప్రతి నెల అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ



**దేవరకొండ, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ జిల్లా దేవరకొండలో ఆలంపల్లి దీపిక ఆధ్వర్యంలో 15 మంది మహిళలు ఒక గ్రూపుగా ఏర్పడి, ప్రతి నెల ఒక ఆలయంలో అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించే మహా సంకల్పాన్ని ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మహిళలు కలిసి ఒడిబియ్యం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి, సమర్పణలు చేశారు. ఈ కార్యక్రమంలో దీపిక, సంధ్యారాణి, సత్య శ్రీవాణి, ధనలక్ష్మి, గిరిజ, శ్రీలక్ష్మి, జ్యోతి, నాగమణి, శ్రీలత, పద్మ, రజిత, సంధ్య, శ్రీవిద్య, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి సేవలో మహిళల సంకల్పం, గ్రామస్థుల ప్రశంసలు పొందుతోంది.

# శిథిలావస్థలో కోళ్లపడకల్ పశువుల దావఖానా

## వైద్యుడు లేక రైతులకు తీవ్ర ఇబ్బందులు



**మహేశ్వరం, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకల్ గ్రామ పశువుల దావఖానా నిర్వహణ లేకుండా శిథిలంగా మారింది. భవనం మామూలు స్థితిలో ఉన్నప్పటికీ, వినియోగం లేకపోవడంతో పాడైపోతోంది. శాశ్వత వైద్యుడు లేక రైతులు సమీప గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. పిచ్చిమొక్కలతో ప్రాంగణం అస్వచ్ఛంగా మారింది. పైకప్పు స్లాబ్ దెబ్బతిని ప్రమాదకర స్థితి ఏర్పడింది.తక్షణం మరమ్మతులు చేసి, శాశ్వత వైద్యుడిని నియమించాలని గ్రామ పశుపోషకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# చినుకు పడితే చాలు నిజాం నగర్ రోడ్డు చిత్తడి?

**-వర్షాలకు రోడ్డు బురద మయమై ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.**
**-బిటి రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది.**







**దేవరకొండ,ఆగష్టు 14, (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలం నిజాంనగర్ గ్రామానికి,దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు బిటి రోడ్డు లేక మట్టి రోడ్డుతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు మట్టి రోడ్డు కాస్త గుంతల మయంగా మారి, నీటి గుంతలతో బురద మయంగా మారి గ్రామానికి వెళ్లకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో దాసరి నెమలిపూర్ నుంచి వయా ఆకుతోటపల్లి, నిజాంనగర్ మీదుగా చెరుకుపల్లి పి.డబ్ల్యు.డి రోడ్డు వరకు 10.50 కిలోమీటర్లకు ఒక కోటి నలభై లక్షల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు నాన ఆవస్థలు పడాల్సిన పరిస్థితి ఎదురయింది.నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులు ప్రారంభించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. తక్షణమే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి పనులు ప్రారంభించాలని నిజాంనగర్ ప్రజలు కోరుతున్నారు.

## -అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి


**వింజమూరి శేఖర్(నిజాం నగర్ వాసి)**



పాలకులు మారిన, ప్రభుత్వాలు మారిన మా గ్రామనికి రోడ్డు వేసే నాయకులు లేరా.?నిజాం నగర్ గ్రామం అంటే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎందుకింత చిన్న చూపు.? చినుకు పడితే రోడ్డు మొత్తం బురద మాయంగా మారుతుంది.ద్విచక్ర వాహనదారులు జారీ పడుతూ తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు త్వరగా స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నిజాం నగర్ గ్రామం రోడ్డు పూర్తిగా బురద మయంగా మారి గుంతల్లో నీరు నిలిచి ఈ రోడ్డు గుండా నిజాంనగర్ గ్రామానికి వెళ్లాలంటే గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి దాసరినెమలి పూర్ నుంచి వయా ఆకుతోటపల్లి, నిజాంనగర్ మీదిగా చెరుకుపల్లి పి.డబ్యా.డి రోడ్డు వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభించి ఆ గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వింజమూరి శేఖర్ అధికారులను కోరారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమానికి సిద్ధం అని హెచ్చరించడం జరిగింది.

## ఫోక్సో న్యాయస్థానం సంచన తీర్పు నిందితుడికి ఉరిశిక్ష





**నల్లగొండ, ఆగస్టు 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లగొండ జిల్లా కేంద్రం లో 2013 ఏప్రిల్ 28న వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 ఏళ్ల మైనర్ బాలికపై మన్యం చెల్క లో హైదర్ ఖాన్ గూడ లో అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడు మహమ్మద్ ముక్రంను ఫాక్సో ఇంచార్జి న్యాయమూర్తి రోజా రమణి ఉరిశిక్షకు తీర్పు ఇచ్చారు. ఎస్ సీ నెం:121/2015 376- ఏ, 302, 201 ఐపిసి , ఫోక్సో చట్టం 2012లోని సెక్షన్ 6 కింద నిందితుడిని దోషిగా నిర్ధారించారు. తీర్పులో భాగంగా రూ.1,10,000 జరిమానా విధించగా, బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు.ఆ బాలిక తల్లి మాట్లాడుతూ 13 ఏండ్లు ఈ సంఘటన జరిగిన తరువాత మా కుటుంబానికి న్యాయం జరిగింది ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు శిక్ష పడ్డ అనంతరము పులి జిల్లా కార్యాలయంలో జిల్లా ఎస్పీ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోలీస్ ఇబ్బందులను సన్మానించిన కుటుంబ సభ్యులు మొట్ట మొదటిసారిగా నలగొండ జిల్లా పోలీసులను చూస్తే పోలీసులపై నమ్మకం కలిగిందని పోలీసుల ముందు వారి కుటుంబ సభ్యులు కంటతడి పెట్టారు నిందితుడిని ఉరిశిక్ష విధించి తమ కూతురికి న్యాయం చేశారని న్యాయస్థానం మరియు పోలీసు వ్యవస్థలపై పూర్తి నమ్మకం కలుగుతుందని నా కూతురికి జరిగిన అన్యాయం ఇంకెవరికి కూడా జరగకుండా ఇలాంటి కఠిన శిక్ష విధించి ఈ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు అనంతరం పోలీస్ అధికారులు న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు.

## నాణ్యత లేకుండా నిర్మాణం

**- కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**
**-సెప్టిక్ ట్యాంక్ కుంగిన ఘటనపై సిపిఎం ఆగ్రహం**



**నల్లగొండ, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న సెప్టిక్ ట్యాంక్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో వర్షాలకు కుంగిపోయిందని, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో గురువారం జరిగిన పరిశీలనలో, 552 లబ్ధిదారులకు ఇండ్లు స్వాధీనపరచాలని, మౌలిక సదుపాయాలకు ?5 లక్షలు కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించినా, నల్లగొండలో కాలయాపన జరుగుతోందని విమర్శించారు. కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు కమిషన్ల కోసం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. తక్షణమే ప్రొసిడింగ్ ఆర్డర్లు జారీ చేసి ఇండ్లు లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, సిపిఎం సభ్యులు తుమ్మల పద్మ, గాదె నర్సింహ, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, గిరిజ, విశాలాక్షి, లాజర్, రజిని, గౌసియా, జయమ్మ, ఫాతిమా, విజయలక్ష్మి, కోట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల ఆలస్యం పై సిపిఎం వినూత్న నిరసన

**బురద రోడ్డుపై వరి నాట్లు వేసిన నాయకులు**



**నల్లగొండ, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్లగొండ-ముషంపల్లి రోడ్డు నిర్మాణం రెండు సంవత్సరాలు గడిచినా పూర్తికాకపోవడంపై సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
బురద మయంగా మారిన రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ– "రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా పనులు నిలిచిపోయాయి. 'డబ్బు లేదు' అనే సాకుతో ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టడం అన్యాయం" అని అన్నారు. తాత్కాలికంగా అయినా బురద గుంటలు పూడ్చి రోడ్డు సర్దాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో కొండా అనురాధ, నలుపరాజు సైదులు, అంజయ్య, వెంకన్న, బక్కయ్య, యాదగిరి, విజయ్ రెడ్డి, శివ, మహేష్, రమేష్, సైదులు, మురళి, అంజమ్మ, సులోచన, మారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్స్



**ఆగస్టు 18 వరకు అవకాశం**

**తిప్పర్తి, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తిప్పర్తి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ 6వ తర గతి నుండి 10వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో మిగిలి ఉన్న ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నాయి. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ .అపర్ణ తెలిపారు. అడ్మిషన్ కావలసిన వారు ఆగస్టు 18 వ తేదీ లోపు 9849113193 నంబర్ ద్వారా లేదా ప్రత్యక్షంగా పాఠశాలను సంప్రదించవచ్చు అని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా త్రిపుర సుందరీ అమ్మవారి బోనాల పండుగ



**తిప్పర్తి ,ఆగస్టు 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిప్పర్తి మండలము లోని తిప్పర్తి గ్రామ పంచాయతీ లో తిప్పలమ్మ గూడెం నందు తిప్పర్తి గ్రామ దేవత శ్రీ త్రిపుర సుందరీ దేవి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా తిప్పర్తి గ్రామ ప్రజలు అందరూ ఈరోజు ఉదయము 6:00 గంటలకు శ్రీ త్రిపుర సుందరి తిప్పలమ్మ తల్లి అమ్మవారి శోభాయాత్రను ప్రారంభించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తిప్పర్తి ఎక్స్ జెడ్పిటిసి డాక్టర్ శ్రీ తండు సైదులు గౌడ్ ,మరియు బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీ తండు నరసింహ గౌడ్ పాల్గొని అమ్మవారి శోభాయాత్ర ప్రారంభిస్తూ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తిప్పర్తి ప్రజలు సుఖ సంతోషాలతో ఆయుష్ ఆరోగ్యాలతో పాడిపంటలు పండిస్తూ ఆ అమ్మవారి సర్వలోక కళ్యాణి ఆ జగన్మాత ఆశీస్సులు ఎప్పుడూ మన తిప్పర్తి గ్రామ పంచాయతీ మీద మన ప్రజల మీద ఉండాలని చల్లగా మన గ్రామము గ్రామ ప్రజలు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారి శోభాయాత్రను ప్రారంభిస్తూ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తిప్పలమ్మ గూడెం తిప్పర్తి మరియు తిప్పర్తి మండల ప్రజలు అందరూ పెద్దలు పాల్గొన్నారు అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేటట్లు చూడాలని వేడుకున్నారు.

# ఎన్ వి టి కి ఘన సత్కారం



**దేవరకొండ,ఆగష్టు 14. (నీలగిరి ఎక్స్‌ప్రెస్).**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ నందు గురువారం నాడు ఎస్బిఐ ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్విటి నీ నల్గొండ ఏఓ ఆఫీసర్స్ అసోసియేషన్ డి జి ఎస్ శ్రామిక్, ఆర్ఎస్ రియాజ్, సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించినారు .ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ఫణీంద్ర, ఎన్ వెంకట్రాం, చరణ్, శ్రీనివాస్, సాయి, శాంతా నాయక్, పవన్, లక్ష్మణ్, చక్రపాణి, శ్రీకాంత్, రాజకుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులకు తక్షణ స్పందన ఇవ్వాలి

## విద్యుత్ శాఖపై ఎమ్మెల్యే బాలు నాయక్ సమీక్ష





**దేవరకొండ, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ శాఖ డైరెక్టర్ శివాజీ, సంబంధిత అధికారులతో వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం సమీక్ష నిర్వహించారు. పాడైన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫ్యూజ్‌లు, లైన్లను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లు, పరికరాలు సిద్ధంగా ఉంచాలని, ప్రజల ఫిర్యాదులకు తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. అంబటోనిగూడెం మధ్యతండలో నీటి నిల్వ ప్రాంతాలను, మైనంపల్లి బ్రిడ్జి వద్ద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ శివాజీ, సీజీఎం భిక్షపతి, ఆర్డిఓ రమణా రెడ్డి, డిటి కృష్ణారావు, డిఈ విద్యాసాగర్, ఏడి సైదులు, సాగర్ రెడ్డి, ముక్కామల వెంకటయ్య గౌడ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వార్షిక ఫాస్టాగ్ పాస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెడుతున్న రూ. 3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నది. ఏడాదికి ఒకేసారి రూ. 3,000 చెల్లించి 200 ట్రిప్పులు హైవే టోల్ ప్లాజాలను దాటేందుకు ఉద్దేశించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాసుల కోసం ప్రీ-బుకింగ్ విండోను ప్రభుత్వం గురువారం ప్రారంభించింది.రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌తోపాటు ఎన్‌హెచ్ఐఏ, కేంద్ర రవాణా, హైవేల మంత్రిత్వశాఖ(ఎంఓఆర్‌టీహెచ్) అధికారిక వెబ్‌సైట్లలో కూడా వార్షిక పాసు యాక్టివేషన్ కోసం ప్రత్యేక లింకు అందుబాటులో ఉంది. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి వాణిజ్యేతర ప్రైవేట్ వాహనాలకు మాత్రమే వార్షిక పాసు వర్తిస్తుంది.

# ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**రామగుండం, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇందిరానగర్‌లో సేవా కార్యక్రమం నిర్వహించారు. కాంట్రాక్టర్లు తేజ, కృపాకర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ స్కూల్, శిశు మందిర్ విద్యార్థులకు బ్యాగులు, బెంచీలు, కుర్చీలు అందజేశారు. మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ "విద్యాభివృద్ధే దేశ బలమవుతుంది" అన్నారు. "మక్కాన్ సింగ్ అన్నగారి జన్మదినాన్ని సేవా రూపంలో జరుపుకోవడం గౌరవంగా భావిస్తున్నాం" అని నిర్వాహకులు తెలిపారు.

# టీఆర్ఎస్ పదేండ్ల పాలనలో బీసీలకు న్యాయం జరిగిందా?

## గంగుల కమలాకర్ స్పందించాలి: పులి ఆంజనేయులు



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
"టీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో బీసీల కోసం ఏం చేసిందో మాజీ మంత్రి గంగుల కమలాకర్ చెప్పాలి" అని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిందని, టీఆర్ఎస్ మాత్రం మద్దతు ప్రకటించలేదని విమర్శించారు. "కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, వినోద్ రావు మాత్రమే రహస్యంగా చర్చలు జరుపుతున్నారు. గంగుల కమలాకర్ ఎందుకు ప్రశ్నించడంలేదు?" అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బొబ్బిలి విక్టర్, వరహాల చారి, వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్, పొన్నం మధు, నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజ్ కుమార్, అందె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాకలో నూతన పసుస భవనం ప్రారంభం

## ఎండపల్లి ఎంపీడీవో కార్యాలయం, క్రీడా మైదానానికి శంకుస్థాపన



**పెద్దపల్లి, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో నూతన పసుస భవనాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎండపల్లి మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించి, "ప్రజలకు చేరువగా, పారదర్శకంగా సేవలు అందించాలి" అని సూచించారు. గొల్లపల్లి మండల యువత కోసం క్రీడా మైదాన నిర్మాణానికి 7 ఎకరాల భూమిని కేటాయించి, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. "గ్రామీణ యువతకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో మూడు సబ్ స్టేషన్లకు స్థల పరిశీలన

## ఓవర్‌లోడ్ తగ్గించేందుకు చర్యలు



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నగరంలో మూడు కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎన్‌పీడీసీఎల్ ఎస్.ఇ రమేష్ బాబు పరిశీలించారు. ఆర్ అండ్ బి కార్యాలయం, పశువైద్యశాల, జ్యోతిబాపూలే మైదానం, జిల్లా పరిషత్, కలెక్టరేట్, ఆటోనగర్ ప్రాంతాల్లో స్థల పరిశీలన జరిగింది. ఇందులో ఒకటి ఇండోర్, రెండు ఓపెన్ సబ్ స్టేషన్లు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ రాజం, ఈ.ఈ శ్రీనివాస్, ఏడిఈలు అంజయ్య, లావణ్య, తహసిల్దార్ నరేందర్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## -బైక్ ప్రమాదంలో గాయపడిన మహిళకు సహాయం



**భూపాలపల్లి, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మోరంచపల్లి బ్రిడ్జి సమీపంలో బైక్‌పై నుండి జారిపడి గాయపడిన మహిళను గమనించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తక్షణమే స్పందించారు. వాహనం ఆపి బాధితురాలిని పరిశీలించి, అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లను సంప్రదించి అత్యవసర వైద్యం అందించాలని సూచించారు. "ప్రాణం కంటే విలువైనది లేదు. ఇబ్బందిలో ఉన్నవారికి సహాయం చేయడం మన కర్తవ్యం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గణపురంలో నూతన పోలీస్ సర్కిల్ ప్రారంభం

## శాంతి భద్రతల బలోపేతమే లక్ష్యం: ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గణపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన పోలీస్ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరేతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ "ప్రజల శాంతి భద్రతల బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. కొత్త సర్కిల్‌తో చట్ట పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుంది" అని తెలిపారు. ఈ సర్కిల్ పరిధిలో గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల స్టేషన్లు ఉండనున్నాయి. చెన్నమనేని కరుణాకర్ రావు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ఎంఎల్ఏ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విభజనగాయాల స్మృతి దినం

## - మౌన ప్రదర్శన
## -బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం



**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
విభజనగాయాల స్మృతి దినం సందర్భంగా బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు నూతన లోగో

## " హు డేర్స్, విన్స్" నినాదంతో ఆవిష్కరణ

**కరీంనగర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు కొత్త లోగోను రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆమోదంతో అధికారికంగా అమల్లోకి తీసుకువచ్చారు.
ఈ లోగోను కమిషనర్ గౌష్ ఆలం ప్రతిపాదించారు. "హు డేర్స్, విన్" అనే నినాదంతో రూపొందించిన లోగోలో అశోక చక్రం, నాలుగు సింహాల చిహ్నం దేశభక్తి, శక్తి, నిబద్ధతను సూచిస్తాయి. "ఈ లోగో పోలీసుల్లో కొత్త స్ఫూర్తి నింపుతుంది" అని కమిషనర్ పేర్కొన్నారు. ఇది యూనిఫాంలు, వాహనాలు, అధికారిక పత్రాలపై వినియోగించనున్నట్లు తెలిపారు.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

### అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన
### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



**నాగపూర్, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# క్షేత్రస్థాయి పరిస్థితులను విస్మరించలేం


### జమ్ముకశ్మీర్ 'రాష్ట్ర హోదా పునరుద్ధరణ' పై సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీం కోర్టు గురువారం విచారించింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను తప్పక పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం స్పష్టం చేసింది.పహల్గాం ఉగ్ర దాడి ఘటన ప్రాముఖ్యతను ధర్మాసనం నొక్కి చెప్పింది. రాష్ట్ర హోదా పునరుద్ధరణపై 8 వారాల్లోగా ప్రతిస్పందన తెలపాలని కేంద్రానికి నోటీస్ జారీ చేసింది. రెండు నెలల్లో రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ హక్కుల కార్యకర్త ఒకరు పిటిషన్ దాఖలు చేశారు.

# శిథిలావస్థలో కోళ్లపడకల్ పశువుల దావఖానా

### వైద్యుడు లేక రైతులకు తీవ్ర ఇబ్బందులు



**మహేశ్వరం, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్లపడకల్ గ్రామ పశువుల దావఖానా నిర్వహణ లేకుండా శిథిలంగా మారింది. భవనం మామూలు స్థితిలో ఉన్నప్పటికీ, వినియోగం లేకపోవడంతో పాడైపోతోంది. శాశ్వత వైద్యుడు లేక రైతులు సమీప గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. పిచ్చిమొక్కలతో ప్రాంగణం అస్వచ్ఛంగా మారింది. పైకప్పు స్లాబ్ దెబ్బతిని ప్రమాదకర స్థితి ఏర్పడింది. తక్షణం మరమ్మతులు చేసి, శాశ్వత వైద్యుడిని నియమించాలని గ్రామ పశుపోషకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సూడాన్‌లో కలరా కాటుకు 40 మంది మృతి

**ఖార్టూమ్ ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్): :** సూడాన్‌లో కలరా కలకలం రేపుతోంది. గత వారంలో సూడాన్‌లోని పశ్చిమ డార్ఫర్ ప్రాంతంలో 2300కి పైగా కలరా కేసులు నమోదవగా, 40మంది మరణించారు. డాక్టర్స్ విథౌట్ బోర్డర్స్ (ఎంఎస్ఎఫ్) గురువారం ఈ విషయాన్ని వెల్లడించింది. సూడాన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి తోడు సూడాన్ ప్రజలు పెచ్చరిల్లిన కలరాతో అత్యంత భయంకరమైన, అధ్వాన్నమైన పరిస్థితులను అనుభవిస్తున్నారని ఎంఎస్ఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. బాధిత ప్రాంతాల్లో కలరా వ్యాక్సిన్ వేస్తున్నారని పేర్కొంది. సూడాన్‌లోని అన్ని రాష్ట్రాల్లో 132 లోకాలిటీల వ్యాప్తంగా 99,756 కేసులు నమోదయ్యాయి. మొత్తంగా 2475 మరణాలు సంభవించాయని సూడాన్ ఆరోగ్య శాఖ వర్గాలు బుధవారం తెలిపాయి. ముఖ్యంగా నిర్వాసితులైన ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఈ వ్యాధి బాగా ప్రబలుతోంది. ఆ ప్రాంతాల్లో పరిశుభ్రమైన తాగునీరు కొరవడడం, పారిశుధ్య సేవలు లేకపోవడం ఈ వ్యాధి పెచ్చరిల్లడానికి కారణమవుతున్నాయని ఆ ప్రకటన పేర్కొంది. దేశంలోజరుగుతున్న పోరు నుండి తప్పించుకునేందుకు ప్రజలు అటూ ఇటూ తిరుగుతుండడంతో కలరా కూడా చాలా వేగంగా వ్యాప్తి చెందుతోందని ఆ ప్రకటన పేర్కొంది. సూడాన్, పొరుగున గల చాద్, దక్షిణ సూడాన్‌లకు పాకుతోంది. 2023 ఏప్రిల్ నుండి సూడాన్‌లో తీవ్ర స్థాయిలో సూడాన్ సాయుధ బలగాలకు, పారామిలటరీ రాపిడ్ సపోర్ట్ బలగాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ


- తొలంగించిన 65లక్షల పేర్లను ప్రచురించండి
- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



**న్యూఢిల్లీ ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

# యూపిలో మాఫియ ఆగడాలకుచెక్

- -యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు
- -ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం
- -పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ





**లక్నో, ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు- అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు- ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఆరుగురు హెచ్-1బీ వీసాదారుల్లో ఒకరికి డిపోర్టేషన్ రిస్క్

### సుమారు సగం మంది భారత్‌కు తిరిగొచ్చేందుకు యత్నాలు





**న్యూఢిల్లీ ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికాలో ఉద్యోగాలను కోల్పోయిన హెచ్-1బీ వీసాదారుల్లో ప్రతి ఆరుగురిలో ఒకరికి లేదా వారికి తెలిసినవారికి గ్రేస్ పీరియడ్ 60 రోజులు ముగియక ముందే డిపోర్టేషన్ నోటీసు (నోటీస్ టు అపియర్, ఎన్‌టీఏ)లు అందాయి. అమెరికాలో ప్రవేశించడంపై శాశ్వత నిషేధాన్ని ఎదుర్కొనే ముప్పు వీరికి ఉంది. బ్లైండ్ అనే యాప్‌లో ఈ నెల 6న నిర్వహించిన పోల్‌లో పాల్గొన్న 1,584 మందిలో దాదాపు సగం మంది తాము భారత దేశానికి తిరిగి వెళ్లిపోతామని చెప్పారు.

అమెరికా నుంచి వెళ్లిపోవాలని బలవంతపెడితే స్వదేశానికి వెళ్లిపోతామన్నారు. ఉద్యోగం కోల్పోయిన వెంటనే అమెరికా నుంచి వెళ్లిపోవాలని ఇమిగ్రేషన్ న్యాయవాదులు సలహా ఇస్తున్నారు. లేనిపక్షంలో అమెరికా నుంచి శాశ్వతంగా బహిష్కరణకు గురయ్యే ముప్పు ఉంటుందని చెప్తున్నారు.

**తిరిగి ఇండియాకు..**

హెచ్-1బీ వీసాలపై ఉన్న ఇండియన్ ప్రొఫెషనల్స్‌లో చాలా మంది తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలని భావిస్తున్నారు. బ్లైండ్ యాప్‌లో నిర్వహించిన మరొక సర్వే ప్రకారం, ఇండియన్ ప్రొఫెషనల్స్‌లో 45 శాతం మంది అమెరికాను విడిచిపెట్టవలసి వస్తే, తిరిగి భారత్‌కు వెళ్తామన్నారు. వేతనం తగ్గిపోతుందని 25 శాతం మంది, జీవన ప్రమాణాలు తగ్గిపోతాయని 24 శాతం మంది, ఉద్యోగావకాశాలు తక్కువ అని 10 శాతం మంది చెప్పారు. మళ్లీ యూఎస్ వర్క్ వీసాను ఎంపిక చేసుకుంటారా? అని అడిగినపుడు 35 శాతం మంది మాత్రమే 'ఔను' అని, 38 శాతం మంది వ్యతిరేకత వ్యక్తం చేశారు.

# ఐ ఫోన్ హ్యాక్ చేస్తే రూ.17.52 కోట్లు.. యాపిల్ కంపెనీ ప్రకటన



**న్యూఢిల్లీ ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఐఫోన్‌ను హ్యాక్ చేస్తే రూ.17.52 కోట్లు రివార్డు ఇస్తామని యాపిల్ సంస్థ ప్రకటించింది. కంపెనీ సెక్యూరిటీ బౌంటీ(బహుమతి) కార్యక్రమంలో భాగంగా తమ ఐఫోన్ సిస్టమ్స్‌ను బ్రేక్ చేసిన వారికి నగదు బహుమతులను అందిస్తామని ప్రకటించింది. భౌతికపరమైన యాక్సెస్ ద్వారా డివైస్ అటాక్ చేయగలిగితే రూ.1.31 కోట్లు, యూజర్ ఇంటరాక్షన్ ద్వారా నెట్‌వర్క్ అటాక్ చేస్తే రూ.2.18 కోట్లు అందిస్తారు.యూజర్ ఇంటరాక్షన్ లేకుండా జీరో-క్లిక్ అటాక్ లాంటి నెట్‌వర్క్ అటాక్ చేస్తే రూ.8.76 కోట్లు పొందొచ్చు. ప్రైవేట్ క్లౌడ్ కంప్యూట్ ఎన్విరాన్‌మెంట్‌లోని రిక్వెస్ట్ డాటా మీద రిమోట్ అటాక్ చేస్తే ఇంతే మొత్తాన్ని అందుకోవచ్చు. లాక్‌డౌన్ మోడ్‌లో నిర్దిష్టమైన ప్రొటెక్షన్లను బైపాస్ చేసినవారు రూ.17.52 కోట్ల మొత్తాన్ని పొందవచ్చు.

# రికార్డు స్థాయికి అమెరికా జాతీయ రుణం

**వాషింగ్టన్ ఆగస్టు 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** : అగ్ర రాజ్యమైన అమెరికా జాతీయ రుణం రికార్డు స్థాయిలో 37లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. కరోనా మహమ్మారి ముందు అంచనాల కంటే చాలా త్వరగా జాతీయ రుణం ఈ కొత్త మైలురాయిని దాటింది. 2020 జనవరిలో కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం వేసిన అంచనాల ప్రకారం 2030 ఆర్థిక సంవత్సరం నాటికి అమెరికా జాతీయ రుణం ఈ స్థాయికి చేరుకుంటుందని భావించారు. కానీ, కరోనా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ మూతపడడం, దానికి తోడు, దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు ట్రంప్, బైడెన్ ప్రభుత్వాలు భారీగా రుణాలు తీసుకోవడంతో జాతీయ రుణం ఊహించిన దానికన్నా చాలా త్వరగా పెరిగిపోయింది. ఐదేళ్లుముందుగానే అంచనాలను దాటేసింది.